క్లుప్తంగా

ఎమ్మెల్సీ అభ్యర్థి ఇజ్రాయేలుకి అభినందనలు



ఎమ్మెల్సీ అభ్యర్థి బొమ్మి ఇజ్రాయేలుని అభినందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పాలకొల్లు అర్బన్: అంబేడ్కర్ కోనసీమ జిల్లా నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన బొమ్మి ఇజ్రాయేలుని పాలకొల్లు నియోజకవర్గానికి చెందిన పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు గురువారం అమలాపురంలో కలిసి ప్రత్యేకంగా అభినందించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ గుర్తింపునిచ్చారని వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖండవల్లి వాసు అన్నారు. ఇజ్రాయేలుని అభినందించిన వారిలో పట్టణ వార్డు ఇన్‌చార్జ్ రామాంపుల పెదమధు, రామాంజుల చినమధు, ముమ్మిడివరపు ఆంజనేయులు, పి.సునీల్ తదితరులు ఉన్నారు.

వైభవంగా తిల్లపాయిలమ్మ జాతర



జాతరలో అలరించిన కాళికాదేవి, అఘోరాల వేషధారుల నృత్య ప్రదర్శన

పాలకొల్లు అర్బన్: మండలంలోని తిల్లపూడిలో ఉన్న గ్రామదేవతలు శ్రీ తిల్లపాయిలమ్మ, శ్రీ మారెమ్మ అమ్మవార్ల జాతర ఉత్సవాలు బుధవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. కేరళ డప్పు వాయిద్యాలు, కాళికాదేవి, అఘోరాల వేషధారుల నృత్య ప్రదర్శన, తప్పెటగుళ్లు, శక్తి వేశాలు, బుట్టబొమ్మలు, గరగల నృత్య ప్రదర్శనలతో జాతర నిర్వహించారు. ముందుగా అమ్మవార్ల ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాత కామిశెట్టి స్వామి అయ్యప్పనాయుడు, సర్పంచ్ నడపన శ్రీనివాసరావు, ఆలయ ధర్మకర్తలు నడపన తాతాజీ, ఈవని సతీష్ తదితరులు జాతర ఉత్సవాలను పర్యవేక్షించారు.

పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ



మొగల్తూరు ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరైన విద్యార్థులు

- పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు
- వెనుకబడిన సబ్జెక్ట్స్‌పై అవగాహన

మొగల్తూరు: విద్యార్థుల భవిష్యత్‌ను నిర్ణయించే పదో తరగతి పరీక్షలపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్నాయి. దీంతో గత ఏడాది కన్నా మెరుగైన ఫలితాలను తీసుకురావాలనే ఉద్దేశంతో ఏబీసీడీ కేటగిరీలగా విభజించి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. నరసాపురం నియోజకవర్గంతో 20 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 4 రెసిడెన్సియల్ పాఠశాలలు, 5 మున్సిపల్ పాఠశాలలు, 4 ఎయిడెడ్ పాఠశాలలకు సంబంధించి 2570 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ప్రతీ రోజు సాయంత్రం 4 గంటల నుంచి 5.30 వరకూ ప్రత్యేక తరతగతులు ఏర్పాటు చేశారు. పరీక్షలకు మరో 50 రోజులు మాత్రమే సమయం ఉండటంతో విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదునిస్తున్నారు. గతేడాది కంటే మంచి ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేస్తున్నారు.ఇప్పటికే సిలబస్ దాదాపు పూర్తి కావడంతో రివిజన్ క్లాసులు ఏర్పాటు చేసి ఏ రోజుకారోజు సంబందిత పాఠ్యాంశంపై పరీక్షలు నిర్వహిస్తున్నారు.

మండలం	ఉన్నత పాఠశాలలు	విద్యార్థులు
నరసాపురం రూరల్	10	522
ఎయిడెడ్ పాఠశాలలు	4	140
మున్సిపల్ స్కూల్స్	5	325
రెసిడెన్సియల్ స్కూల్స్	4	201
మొగల్తూరు మండలం	10	612

ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం



పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. పరీక్షలకు ఇంకా సమయం ఉండడంతో రోజు వారి ప్రణాళికను అమలు చేసి విద్యార్థులను మానసికంగా సిద్ధం చేస్తున్నాం.

– ఎస్‌వీ మూర్తి రాజు, హెచ్‌ఎం, మొగల్తూరు ఉన్నత పాఠశాల

ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు



ఉపాధ్యాయులు మా చదువులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. సాయంత్రం సమయంలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుండటంతో పాటు గ్రేడ్‌లు వారీగా విభజించి క్లాసులు చెబుతున్నారు. అనుమానాలను నివృత్తి చేసుకోవడానికి ప్రత్యేక తరగతులు బాగా ఉపయోగపడుతున్నాయి.

– కృపామణి, పదోతరగతి, మొగల్తూరు

గ్రేడ్‌లుగా విభజిస్తున్నారు



పాఠ్యాంశాన్ని అర్థమయ్యే రీతిలో ఒకటికి రెండు సార్లు వివరించి మా నుంచి జవాబులు రాబడ్తున్నారు.అన్ని సబ్జెక్టుల్లోను మంచి మార్కులు తెచ్చుకోవాలని కృషి చేస్తున్నా. తప్పకుండా మంచి మార్కులు తెచ్చుకుంటాను

– లక్కు శ్రీ రామాంజనేయులు, పదోతరగతి, మొగల్తూరు

నేటి నుంచి జాతీయ సమైక్యతా శిబిరం



బ్రోచర్ విడుదల చేస్తున్న దృశ్యం

నరసాపురం: వైఎన్ కళాశాలలో శుక్రవారం నుంచి 9వ తేదీ వరకూ వారం రోజులపాటు జాతీయ సమైక్యతా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ చెప్పారు. గురువారం కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కార్యక్రమం బ్రోచర్ విడుదల చేసి వివరాలు వెల్లడించారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మంత్రిత్వశాఖ, జాతీయ సేవా పథకం ప్రాంతీయ కన్వీనర్, వైఎన్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ జాతీయ సమైక్యతా శిబిరం నిర్వహిస్తున్నారు. జాతీయ సేవా పథకం ప్రాంతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ మాట్లాడుతూ 12 రాష్ట్రాలకు చెందిన 212 మంది విద్యార్థులు, జాతీయసేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్లు శిబిరంలో పాల్గొంటారని చెప్పారు. సేవా తత్పరత, శ్రమ దానం, వివిధ రాష్ట్రాల ఆచార వ్యవహారాలు, భాష, సంప్రదాయాలు, సంస్కృతులు, సమాజ అభివృద్ధికి తోడ్పడే తత్వం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. చినిమిల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నిర్వహించే ఇలాంటి కార్యక్రమానికి ఈ ఏడాది ఆతిథ్యం ఇచ్చే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం తమ కళాశాలకు కల్పించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు, సబ్‌కలెక్టర్ సూర్యతేజలు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

ఉద్యోగం పొందిన పూర్వ విద్యార్థికి సత్కారం



ముత్యాలపల్లిలో భారతిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

మొగల్తూరు: తమ వద్ద విద్యనభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకోవడం తమకు ఆనందంగా ఉంటుందని హెచ్‌ఎంబాల నాగమణి అన్నారు. ముత్యాలపల్లి గ్రామానికి చెందిన కొల్లాటి భారతి ఇటీవల మత్స్యశాఖాధికారిగా ఎంపికవడంతో గురువారం గ్రామంలోని బండి ముత్యాలమ్మ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారతి తండ్రి బండి ముత్యాలమ్మ ఆలయ చైర్మన్ కొల్లాటి రామారావు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించమని రూ.15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.గోపాలకృష్ణంరాజు, కె.నాగరాజుకుమార్, ఎ.శ్రీనివాస్, చింతపల్లి కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

యువత ఉపాధికి సీఎం జగన్ అండ



అయోధ్యలంకలో గడపగడపకూ మన ప్రభుత్వంలో సంక్షేమాన్ని వివరిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి యువతకు ఉపాధి కల్పించడానికి రాష్ట్రాన్ని పారిశ్రామీకరణ దిశగా అభివృద్ధి చేసి అండగా నిలుస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం ఆచంట మండలం అయోధ్యలంక, మర్రి మూలల్లో గడపగడపకూ మన ప్రభుత్వం నిర్వహించి లబ్ధిదారులకు అందించిన సంక్షేమాన్ని వివరించారు. మూడేళ్ల కాలంలో యువతకు లక్షలాది ఉద్యోగాలు అందించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అనేక ఉద్యోగాలు అందించారన్నారు. చంద్రబాబు కాలంలో యువతకు ఉద్యోగవకాశాలు లేక అల్లాడిపోయేవారన్నారు. నేడు అలాంటి దుస్థితి తప్పిందన్నారు. దీంతో పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకాలు అందించి రాష్ట్రంలో నూతన పరిశ్రమలకు అవకాశం కల్పించి యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉండే విధంగా కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి బాటల్లో ముందుకు తీసుకువెళ్లి దేశంలోనే ముందంజ వేయించారన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమాన్ని అందించి అన్ని వర్గాల మన్ననలు పొందుతున్నారన్నారు. సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, సర్పంచ్ కడలి కృష్ణవేణి, ఏఎంసీ డైరెక్టర్ మానుకొండ వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు కడలి వెంకటరెడ్డి, గుడాల శ్రీను, కంచుస్తంభం శ్రీను, అడ్డాల గంగరాజు, మానుకొండ సత్యనారాయణ, గొల్లపల్లి బాలకృష్ణ, నేతల సంజీవరావు, దాకే గోపి, దాకే మోహనరావు, జడ్డు వీరా వెంకట సత్యనారాయణ, మానుకొండ సూరిబాబు, చిట్టినీడి యాదవకృష్ణ, తరపట్ల సూర్యనారాయణ మూర్తి, కొప్పాడి సత్యనారాయణ, రొక్కాల వెంకటేశ్వరరావు, మడిమెట్ల రాంబాబు, వడ్లమూడి శ్రీనివాస్, సరేళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

దక్షిణకాశీ శ్మశాన వాటిక అభివృద్ధి



సిద్ధాంతంలో శ్మశాన వాటికను పరిశీలిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: దక్షిణకాశీగా పేరుగాంచిన సిద్ధాంతంలోని కేదారీ ఘాట్ శ్మశాన వాటికను అభివృద్ధి చేయనున్నట్లు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం సిద్ధాంతంలో కేదారీఘాట్ శ్మాశాన వాటికను పరిశీలించారు. డెల్టా ప్రాంతంలో పవిత్రమైన శ్మశానంగా పేర్గాంచిన సిద్ధాంతం శ్మశాన వాటిక ఇప్పటి వరకూ అభివృద్ధికి నోచుకోకుండా ఉండిపోయిందన్నారు. అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చి అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు చిన్నం ఏడుకొండలు, నడిపూడి సొసైటీ అధ్యక్షుడు కేశవరపు గణపతి, తోరాటి వెంకటేశులు, చింతపల్లి ప్రసాద్, సామ్యేలు, సక్కా సూర్యనారాయణ పాల్గొన్నారు.

పాలకొల్లు పట్టణ సీఐగా రాంబాబు



సీఐ రాంబాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్సై

పాలకొల్లు సెంట్రల్: పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా డి.రాంబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. 2004 బ్యాచ్‌కు చెందిన రాంబాబు కోరుకొండలో ఆర్‌ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. రాజమండ్రి అర్బన్ స్పెషల్ బ్రాంచ్, ఏజీఎస్ ట్రాన్స్‌పోర్ట్‌లో పని చేసి పదోన్నతిపై సీఐగా పోలీస్ కంట్రోల్ రూమ్‌లో అనంతరం రాజమండ్రి క్రైం బ్రాంచ్ తదుపరి కడియం సీఐగా పనిచేసి ఇక్కడకు బదిలీపై వచ్చినట్లు తెలిపారు. పట్టణ ఎస్సై ఎస్.ముత్యాలరావు, పోలీసు సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులు పుష్పగుచ్ఛాలతో ఆయనకు స్వాగతం పలికారు.


డంపింగ్ యార్డ్ పరిశీలన



డంపింగ్‌యార్డ్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ సారథి

పాలకొల్లు సెంట్రల్: 'కమ్మేస్తున్న డంపింగ్ యార్డ్ పొగ' శీర్షికతో గురువారం సాక్షిలో ప్రచురితమైన కథనంతో మునిసిపల్ కమిషనర్ బిఆర్ఎస్ సారథి స్పందించారు. గురువారం స్థానిక రామయ్య హాలు వద్ద ఉన్న డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. రోడ్డుపై వేసిన చెత్తను చూసి శానిటరీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మునిసిపల్ రిజర్వ్ స్థలాలు వర్షాకాలం వచ్చిందంటే మునిగిపోతున్నాయని దానివల్ల నీరు బయటకు వెళ్లే మార్గం లేక నీరు నిల్వ ఉండి దుర్వాసన వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అందువల్ల డంపింగ్ యార్డులో ఉన్న మట్టిని వేసి పూడిస్తే రెండు ప్రక్షాళన అవుతాయన్నారు. దీనికి సంబంధించిన ఎస్టిమేషన్ తయారు చేయాలని వారం రోజుల్లో పను ప్రారంభించాలని శానిటరీ, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీర్ సాంబశివుడు, టీపీఓ వీరబ్రహ్మం, ఆర్ శ్రీనివాసరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు, కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.


కనకదుర్గమ్మ కల్యాణోత్సవాలు ప్రారంభం



కల్యాణోత్సవాల్లో అంకురార్పణ చేస్తున్న భక్తులు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక యడ్లబజారు సెంటర్‌లో ఉన్న శ్రీ కనకదుర్గా మల్లేశ్వరస్వామి కల్యాణమహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. విద్యుత్ దీపాలంకరణలతో, పూల అలంకారాలతో అమ్మవారి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభించారు. రాత్రి 7.45 గంటలకు దాసిరెడ్డి శ్రీనివాసరావు వరలక్ష్మీ దంపతులతో అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమాలతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం రాత్రి 7.29 గంటలకు అమ్మవారి కల్యాణం ప్రారంభించనున్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధర పెంపు దారుణం



నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

పెనుగొండ: పేదల నడ్డి విరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధర పెంచడం దారుణమని, వెంటన ధర పెంపును ఉపసంహరించుకోవాలని సీపీఎం నాయకుడు షేక్ పాదుషా డిమాండ్ చేశారు. గురువారం పెనుగొండ కోడి పందేల దిబ్బలో గ్యాస్ ధర పెంపును నిరసిస్తూ ఆ పార్టీ నాయకులు ధర్నా చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మాదాసు నాగేశ్వరరావు, నీలాపు ఆదినారాయణ, శీలం ఏసు, గెద్దాడ శ్రీను, గుర్రాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన



యర్రంశెట్టివారిపాలెంలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం



పాలకొల్లు సుభాష్‌చంద్రబోస్ పాఠశాలలో అవగాహన కల్పిస్తున్న వైద్యులు

నరసాపురం రూరల్: చిన్న వయస్సులో వివాహాలు చేయడంవల్ల ఎదుర్కొనే పలు సమస్యలు గురించి బాలికలంతా అవగాహన కల్పించుకోవాలని డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ ప్రసాద్ అన్నారు. యర్రంశెట్టివారిపాలెం గ్రామంలోని ఉన్నత పాఠశాల గురువారం జరిగిన బేటీ బచావో-బేటీ పఢావో, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎల్బీచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు నిహారిక, మాధురిలు, హెల్త్ ఎడ్యుకేటర్ ప్రసన్నకుమార్, నాగమణి, సీహెచ్‌వో గాడి దేవీప్రసన్న పాల్గొన్నారు.

సీతారామపురంలో..

బాలికల ఆరోగ్యం, వివాహవయస్సు నియంత్రణలపై బాలికలకు అవగాహన కలిగి ఉండాలని విద్యార్థినులకు సీతారామపురం క్లష్టర్ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్‌వో) నేలపూడి సారారాణి అన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మండలంలోని సీతారామపురం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం తోట మీనాకుమారి, మహిళాపోలీస్ పంపన వాసంతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎండీ హసీనా పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: విద్యార్థులు అన్ని రంగాలలోను ముందుండాలని మొగల్తూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దినేష్ కోరారు. గురువారం స్థానిక పెన్మత్స రంగరాజు జిల్లా ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా భేటీ భచావో భేటీ పడావో కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఎం ఎస్‌వీ మూర్తిరాజు, డాక్టర్ సుబ్బారావు, సిబ్బంది శ్రీనివాస్, వి.సునీత, కె.సాంబశివరావు, దివ్యశ్రీ పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీ సుభాష్‌చంద్రబోస్ ఉన్నత పాఠశాలలో గురువారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ జాన్ లియో మాట్లాడుతూ ఇంకా ఆడపిల్ల అంటే పురిట్లోనే చంపుకునే వ్యక్తులు ఉండడం దురదృష్టకరమని అన్నారు. సమాజంలో ఆడపిల్లలు ధైర్యంతో ముందుకు వెళ్లాలన్నారు. విద్యలో పురుషులతో సమానంగా ఉంటూ రాజ్యాంగం కల్పించిన హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్‌కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పెనుగొండ: రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలు సత్వరం పరిష్కరించాలని ఏపీటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పీఎస్‌వీ ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం పెనుగొండలో ఏపీటీఎఫ్ మండల శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో పీవీ రాఘవులు, పి.పోతురాజు, కె.రాంబాబు, పి.జనార్ధన స్వామి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

సాక్షి, భీమవరం: ఆక్వా రైతులు నిబంధనల ప్రకారం సాగు చేసుకోవాలని మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎల్ఎల్ఎన్ రాజు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరిసాగుకు ఉపయోగించే నీటిని విద్యుత్ మోటార్ల ద్వారా ఆక్వా చెరువులకు మళ్లిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అక్రమంగా ఆక్వా చెరువులకు నీటిని మళ్లిస్తే మోటార్లను సీజ్ చేస్తామని వివరించారు.

యువ శాస్త్రవేత్త అంత్యక్రియలు

పెనుగొండ: అతి చిన్న కుటుంబం నుంచి శాస్త్రవేత్త స్థాయికి చేరుకొని, స్నేహితుని మోసానికి గురై ఆత్మహత్యకు గురైన యువ శాస్త్రవేత్త వనం రమేష్ అంత్యక్రియలు గురువారం పెనుగొండలో నిర్వహించారు. ఫిబ్రవరి 28న హైదరాబాదులో వనం రమేష్ ఆత్మహత్య చేసుకున్న సంగతి పాఠకులకు విదితమే. కాగా, గురువారం రమేష్ మృతదేహాన్ని పెనుగొండ తీసుకువచ్చిన కుటుంబ సభ్యులు దహన సంస్కారాలు నిర్వహించారు. కుటుంబాన్ని ఉన్నతస్థితికి తీసుకు వెళతాడనుకొన్న కొడుకు ఆత్మహత్యకు పాల్పడంతో తల్లిదండ్రులు ఆంజనేయులు, విజయలు రోదన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతుడుకు రమేష్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.